ఎమ్మెల్యే అభినందన



మనీష్‌యాదవ్‌ను
సత్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మల్లాపూర్: సౌత్ ఆఫ్రికాలోని టాంజానియ దేశంలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన మనీష్‌యాదవ్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో మిగిలిన ఎత్తైనా పర్వతాలను అధిరోహించాలని సూచించారు. బీఆర్‌ఎస్ నేత సాయిజెన్‌శేఖర్ తదితరులున్నారు.

వైభవంగా గరుడహోమం



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా రెండోరోజు గరుడహోమం, ధ్వజారోహణం, రాత్రి శేషవాహన సేవ పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు, అర్చకులు తులసీ రమణాచార్యుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈవో రవీందర్‌రెడ్డి, క్లర్క్ సుధాకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు శంకర్, గణేష్, కుమార్, రవీందర్‌రెడ్డి, సురేష్‌సింగ్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

బోడుప్పల్ డీఈ బదిలీ

బోడుప్పల్: నగర పాలక సంస్థలోని ఇంజినీరింగ్ విభాగంలో డిప్యూటీ ఇంజినీర్‌గా పనిచేస్తున్న చిరంజీవులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయనను ఖమ్మంకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్వర్వులు జారీ చేశారు.

రా చెరువు కట్టపై మొక్కలు నాటాలి

బోడుప్పల్: నగర పాలక సంస్థ పరిధిలోని రా చెరువు కట్టపై వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని కోరుతూ సామాజిక కార్యకర్త డాక్టర్ లక్ష్మీ వీరమల్లు బుధవారం బోడుప్పల్ కమిషనర్ శైలజకు వినతిపత్రం అందజేశారు. హెచ్‌ఎండీఏ నిధులతో చెరువును సుందరీకరిస్తున్నారని, దీనిలో భాగంగా మొక్కలు నాటి వాకింగ్‌కు వచ్చే కాలనీవాసులకు ఆహ్లాదం, ఆనందం కలిగించేలా సంరక్షించాలని ఆయన వినతిపత్రంలో కోరారు. దీనిపై కమిషనర్ శైలజ సానుకూలంగా స్పందించినట్లు ఆయన వివరించారు.

సమీకృత వ్యర్థాల పార్కు సందర్శన

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పర్వతాపూర్‌లోని సమీకృత వ్యర్థాల పార్కు(డంపింగ్‌యార్డు)ను 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం నాగారం పురపాలక సంఘం కార్యాలయ సిబ్బంది సందర్శించారు. స్వచ్ఛ్ పీర్జాదిగూడలో భాగంగా సమీకృత వ్యర్థాల పార్కును సందర్శించి అక్కడ జరుగుతున్న తడి,పొడి చెత్త వేరుచేసే విధానాన్ని పరిశీలించారు. తడిచెత్తతో బ్రికెట్స్, కంపోస్టు తయారీ, పొడిచెత్తతో రీసైక్లింగ్ చేస్తున్న వివిధ ప్రక్రియలను, మిషనరీల పనితీరును పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇంజినీర్ సాయినాథ్‌గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిషోర్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, బాలమురళీకృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కాప్రా: విద్యుత్ మరమ్మతులు, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపుతో శుక్రవారం సైనిక్‌పురి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు కాలనీలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సత్యనారాయణ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాధనవిహార్, కట్టమైసమ్మ టెంపుల్, సంఘమిత్ర, గ్రీన్ పార్క్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మల్లాపూర్: నాచారం ఇండోర్ కాకతీయ కర్షక్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ కార్తికేయనగర్ ఫీడర్ పరిధిలో గురువారం మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ఫీడర్ల మరమ్మతుల కారణంగా కార్తికేయనగర్, వీరారెడ్డినగర్, నాచారం మెయిన్‌రోడ్డు ఎర్రకుంటలో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు నాచారం విద్యుత్ ఏఈ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు.

మురుగు సమస్య పరిష్కారానికి కృషి

అల్వాల్: డివిజన్ సుధ కన్‌స్ట్రక్షన్ వద్ద మురుగు సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ శాంతి బుధవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. సమస్యను త్వరిత గతిన పరిష్కరించాలని ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు. జలమండలి అధికారి శేఖర్, లింగారెడ్డి, రెహమత్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐ బోధన.. నైపుణ్య సాధన

- ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ పాఠాలు
- పేద విద్యార్థులకు వరం
- బాగుందంటున్న విద్యార్థులు
- ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు



జైపురికాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ద్వారా పాఠాలు వింటున్న విద్యార్థులు

నాగోలు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు విద్యాశాఖ అధికారులు ఏఐ(కృత్రిమ మేధస్సు) పాఠాలు అందుబాటులో తీసుకొచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వారికి ఏఐ బోధన వరంగా మారగా చదువులో వెనుక బడిన వారికి ఎంతో బాసటగా నిలుస్తోంది. ఉప్పల్ మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో ప్రస్తుతం ఏఐ బోధన కొనసాగుతుంది. ఇందు కోసం ఆయా పాఠశాల్లో ఇంటర్‌నెట్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా సాంకేతిక పాఠాలు బోధిస్తున్నారు. ఇందు కోసం రూపొందించిన ఎక్సెల్ ఏఐ ఫర్ ఎఫ్‌ఎల్‌ఎన్ టూల్ విద్యార్థులకు ట్యూటర్‌లా ఉపయోగపడుతొంది. పాఠానికి సంబంధించిన క్లిష్టమైన, ముఖ్యమైన విషయాలను కంప్యూటర్ తెరపై చూస్తూ హెడ్‌ఫోన్ల ద్వారా వింటుడటంతో ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునేలా..

మేడ్చల్ జిల్లా పరిధిలోని రెండు ప్రాథమిక పాఠశాలలకు ఎంపిక చేశారు. అందులో ఉప్పల్ మండల పరిధిలోని నాగోలు డివిజన్ జైపురికాలనీ ప్రాథమిక పాఠశాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను గత సంవత్సరం ఆక్సృతి ప్రాజెక్టు వారి సహకారంతో 10 కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ కోర్సును ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. ఏఐ ఆధారిత లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల బలహీతనలను గుర్తించి, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం ఉంటుంది. ఏఐ టెక్నాలజీ సహాయంతో నేర్చుకునే విధానాన్ని విశ్లేషించి వారికి తగిన మార్గదర్శకత ఇవ్వనున్నారు.

ఆట్టుకునేలా బోధన..

విద్యార్థులకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో చిన్నారులను ఆకట్టుకునేలా ఏఐ ద్వారా బోధన అందిస్తున్నారు. ఎంపిక చేసిన 3, 4, 5 తరగతుల వారికి తరగతికి పదిమంది విద్యార్థులను ఒక బ్యాచ్‌గా ఏర్పాటు చేసి..ఒక్కో బ్యాచ్‌కు తెలుగు వాచకం, గణితం అభ్యాసన సామర్థ్యాల పెంపునకు 20 నిమిషాల పాటు బోధన కొనసాగుతంది. బాలబాలికల వ్యక్తిగత సామర్థ్యాన్ని అంచనా వేసి, కృత్రిమ మేధతో రూపొందించిన పాఠాల ద్వారా ఆసక్తికర, సులభంగా అర్థమయ్యేలా కంప్యూటరే బోధిస్తుంది. విద్యార్థులకు కంప్యూటర్ వాడకంతో సాంకేతికతపై భయం తొలగి అవగాహన పెరుగుతుంది.

చాలా బాగుంది..



అర్థంకాని పదాలు, గణిత పాఠాలు కంప్యూటర్ ద్వారా ఏఐ సులభంగా అర్థమయ్యే విధంగా బోధిస్తుంది. మాకు ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది.

ప్రశాంత్, 5వ తరగతి విద్యార్థి

విద్యాబోధన మెరుగుపడుతోంది..



ఏఐతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనాలు ఉన్నాయి. పుస్తకాలు చదవులేని వారు చదువులో వెనుకబడిన వారికి చాలా ఉపయోగపడుతుంది. ఏఐ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ వాడకంతో సాంకేతికతను భయం తొలిగి అవగాహన పెరుగుతుంది. ఏఐ బోధనతో చదవడం, రాయడం, గణిత ప్రక్రియల్లో వెనుకబడిన విద్యార్థులు మెరుగవుతున్నారు.

-బత్తుల శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎం
జైపురికాలనీ పాఠశాల

చాలా కాలం గుర్తుంటాయి..



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఏఐ కోర్సు వెనుకబడిన చిన్నారులకు సులభంగా అర్థమయ్యేలా కంప్యూటరే బోధిస్తుంది. ప్రత్యేక సాంకేతిక ఏర్పాటు చేసిన టూల్ విద్యార్థులకు ట్యూటర్‌లా ఉపయోగపడుతోంది. పాఠానికి సంబంధించిన క్లిష్టమైన, ముఖ్యమైన విషయాలను కంప్యూటర్ తెరపై చూస్తూ..హెడ్‌ఫొన్ల ద్వారా వింటుండంతో ఎక్కువ కాలం గుర్తుంటాయి. - అనంతరెడ్డి-ఉపాధ్యాయుడు.

సులభంగా అర్థమవుతోంది..



ఏఐ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం లభిస్తుంది. కంప్యూటర్ వినియోగించడంతో మాకు అవగాహన పెరుగుతుంది. ఇక్కడ తెలుగు, ఆంగ్లం, గణితంతో అభ్యసన సామర్థ్యల పెంపునకు రోజు బోధన కొనసాగుతంది. సులభంగా అర్థమయ్యేలా కంప్యూటరే బోధిస్తుంది.

లిఖిత-5 వ తరగతి విద్యార్థిని

బాధ్యతగా నిమజ్జనాన్ని నిర్వహించాలి



మల్కాజిగిరి: సఫిల్‌గూడ నిమజ్జనఘాట్, బండచెరువు మినీ పాండ్‌లో బాధ్యతగా నిమజ్జనాన్ని నిర్వహించాలని కార్పొరేటర్ శ్రవణ్, భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులు, రాజకీయపార్టీ నాయకులు, మండపాల నిర్వాహకులు మల్కాజిగిరి సర్కిల్ డీసీ జకియా సుల్తానాకు విజ్ఞప్తి చేశారు. బుధవారం అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు అధికారులకు తెలియజేశారు. అన్ని రాజకీయపార్టీలతో ఒకే స్వాగత వేదిక ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈఈ లక్ష్మణ్, పీఓ మల్లికార్జున్, ఏసీపీ శ్రీనివాస్, ఏఎమ్‌హెచ్ఓ డాక్టర్ మంజుల, ఎస్సై శంకర్, వివిధ విభాగాల అధికారులు ఆనంద్, రామకృష్ణ, రుత్విక్, నవీన్, కిరణ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, గోపి, దాసన్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి



శంకుస్థాపనలో కార్పొరేటర్
రజితాపరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్: డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉప్పల్ డివిజన్ సత్యానగర్ కాలనీలో రూ. 1.5 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సత్యనగర్ కాలనీ అధ్యక్షుడు కాటేపల్లి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు సతీష్, ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ శాంతినగర్ శ్మశానవాటిక నిర్మాణానికి ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి రూ. 56 లక్షల నిధులు మంజూరు చేయించారు. మంజూరు పత్రాన్ని కాలనీవాసులకు అందజేశారు. కమ్యూనిటీహాల్ నిర్మాణంలో మిగిలిన పనుల కోసం అదనంగా రూ. 15 లక్షలు, ముదిరాజ్ శ్మశానవాటిక అభివృద్ధికి రూ. 31 లక్షలను మంజూరు చేయించి ఆయా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు అందజేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



మల్లాపూర్: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై మైబెల్లి తెలిపిన వివరాల ప్రకారం.. అతడికి 50 ఏళ్లు ఉంటాయని స్థానికంగా యాచిస్తూ.. జీవనం సాగించేవాడని స్థానికులు చెబుతున్నారు. సంబంధీకులు ఉంటే నాచారం పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

ప్రజా యుద్ధనౌకకు ఘన నివాళి

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు వర్థంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం వెంకటాపురం డివిజన్ మహాబోధి విద్యాలయలో ఆయన సతీమణి విమల గద్దర్, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం



మహాబోధి విద్యాలయలో
నివాళులర్పిస్తున్న గద్దర్ సతీమణి విమల



భూదేవినగర్‌లో మాట్లాడుతున్న వెన్నెల గద్దర్

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

రామంతాపూర్ : జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని ప్రిన్సిపాల్ వినయ్‌కుమార్ తెలిపారు. నేటితో గడువు ముగుస్తుందని, రేపు స్పాట్ అడ్మిషన్ల సీట్లు కేటాయిస్తామన్నారు. ఈ స్పాట్ అడ్మిషన్ల కోసం ఎస్ఎస్‌సీలో ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుందని పాలిసెట్ ఎంట్రెన్స్ ఉత్తీర్ణత అవసరం లేదని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. స్పాట్ అడ్మిషన్లలో కెమికల్, మెటలర్జికల్, ప్యాకేజింగ్ కోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి కలిగిన వారు జవహర్‌లాల్‌నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రామంతాపూర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

వినాయక మండప నిర్వాహకులకు హైడ్రా నోటీసులు !

బోడుప్పల్: 13వ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో రోడ్డుపై నిర్మించిన వినాయక మండప నిర్వాహకులకు హైడ్రా అధికారులు నోటీసులు జారీ చేశారు. స్థానికులు రోడ్డుపై మండపం కట్టడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, హైడ్రా దృష్టికి తీసుకెళ్లగా.. ఈ మేరకు వారు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హైడ్రా అధికారులతో మాట్లాడుతూ 2012లో కొంతమంది దాతల సాయంతో వినాయక ఉత్సవాల కోసం ఈ మండపాన్ని నిరిమ్మంచుకున్నామని వివరించారు. ఈ మండపాన్ని కూల్చొద్దని, త్వరలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకున్న తర్వాత తామే తొలగిస్తామని కాలనీవాసులు హామీ ఇవ్వడంతో అధికారులు అక్కడ నుంచి వెళ్లిపోయారు.

విద్యుదాఘాతంతో దినసరి కార్మికుడి మృతి

ఉప్పల్: ఉప్పల్ భగాయత్‌ల నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తు భవనం వద్ద విద్యుదాఘాతంతో దినసరి కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పల్ భగాయత్‌లో ఓ బహుళ అంతస్తు నిర్మాణం కోసం ఇంటి యాజమాని రాజ్‌కుమార్ ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద అడ్డా నుంచి కర్నూలు జిల్లా ప్రాంతానికి చెందిన జాముదం ఆంజనేయులు(36) లేబర్‌ను పనికోసం తీసుకెళ్లాడు. అక్కడ పిల్లర్ గుంతలో నీరు నిలవడంతో అందులోని నీటిని మోటారు సాయంతో బయటకు తీసే సమయంలో ఆంజనేయులు కరెంటుషాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. యజమాని నిర్లక్ష్యం కారణంగానే కార్మికుడు మృతి చెందాడని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ అసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యూజీడీ నిర్మాణ స్థలం పరిశీలన



అధికారులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఎమ్మెల్యేతో కుషాయిగూడ మార్కెట్ ప్రతినిధులు

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్ పరిధిలోని రెడ్డికాలనీ, భగవాన్‌కాలనీ, కృష్ణనగర్, ఎంఆర్‌ఆర్ కాలనీలకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో తరచుగా మురుగు సమస్యతో ఇబ్బందులు పడేవారు. డ్రైనేజీ నిర్మాణం జైళ్ల శాఖకు చెందిన భూభాగంలోంచి నిర్మాణం చేయాల్సిన పరిస్థితి ఉండటంతో ఏళ్లు గడిచినా డ్రైనేజీ నిర్మాణం చేసేందుకు సాధ్యం కాలేదు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవ తీసుకుని జైళ్లశాఖ అధికారులను పలుమార్లు కలిసి అనుమతులు తీసుకొచ్చారు. దీంతో బుధవారం ఎమ్మెల్యే ఇంజినీరింగ్, జైళ్లశాఖ అధికారులతో కలిసి యూజీడీ నిర్మాణం చేపట్టాల్సిన స్థలాన్ని పరిశీలించారు. ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంజినీరింగ్ ఈఈ నాగేందర్, స్థానిక నేతలు పాండాల శివకుమార్‌గౌడ్ నేమూరి మహేష్‌గౌడ్, బొడిగె రాజుగౌడ్, జౌండ్ల ప్రభాకర్‌రెడ్డి, నర్సింహ్మా, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధి.. వ్యాపారులకు తోడ్పాటు

కుషాయిగూడ: కుషాయిగూడ మార్కెట్ ఆధునీకరణకు నిధులు మంజూరు కావడంతో బుధవారం కుషాయిగూడ కూరగాయాల మార్కెట్ ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ అభివృద్ధితో పాటు వ్యాపారులకు అవసరమైన తోడ్పాటును అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ నేత నేమూరి మహేష్‌గౌడ్, మార్కెట్ అధ్యక్షుడు వాకిటి శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌గౌడ్, రాజిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై మాన్సూన్ స్పెషల్ డ్రైవ్



హెచ్‌బీకాలనీలో స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న డీసీ జగన్

కుషాయిగూడ: ప్రతి ఒక్కరు సామాజిక స్పృహ కలిగి ఉండాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ అన్నారు. వర్షాకాలం ముందస్తు చర్యల్లో భాగంగా బుధవారం మీర్‌పేట్-హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని మీర్‌పేట్, ఎన్టీఆర్‌నగర్, లక్ష్మీనర్సింహ్మకాలనీ, వెంకటరమణ కాలనీ, న్యూ నరసింహకాలనీల్లో మాన్సూన్ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో అన్ని విభాగాల అధికారులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఇసుక మేటలు, రోడ్లపై పేరుకుపోయిన చెత్తకుప్పలు, పిచ్చి మొక్కల తొలగింపుతో పాటు కాలనీల్లో పార్కులను శుభ్రం చేశారు. అనంతరం బండబావిని సందర్శిచారు. అక్కడ నర్సరీ నిర్వహణను అధికారులు పరిశీలించారు. ఈనెల 8 వరకు స్పెషల్‌డ్రైవ్ కొనసాగుతుందని డీసీ వివరించారు. సీఎంహెచ్ఓ పద్మజ, ఏఎంహెచ్ఓ మధుసూదన్‌రావు, ఈఈ నాగేందర్, డీఈ రూప తదితరులున్నారు.

ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి



ఇంకుడు గుంత ఏర్పాటును పరిశీలిస్తున్న
కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: అవకాశం ఉన్న ప్రతి ఒక్క ఇంటి వద్ద ఇంకుడు గుంత ఏర్పాటుకు ప్రాధాన్యతను ఇవ్వాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. బుధవారం ఆర్‌కేనగర్, విష్ణుపురి కాలనీల్లో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీల్లో వరద నీరు దిగువకు ప్రవహించే ప్రాంతాన్ని గుర్తించి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించామన్నారు. వాహనదారులకు ఇబ్బంది లేకుండా పటిష్టంగా గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఏర్పాటు వలన నీటి ఎద్దడి నివారించగల్గుతామన్నారు. ఏఈ నవీన్, వీఐ రమేష్, ప్రసాద్, విమల, నందు, జైకృష్ణ, వేణు తదితరులున్నారు.

స్థానిక సమస్యలు పరిష్కరించండి



కమిషనర్ కర్ణన్‌కు
వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి

కుషాయిగూడ: డివిజన్ సమస్యలు, అవసరాలపై జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి బుధవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, హనుమాన్‌కాలనీ, నాగర్జుననగర్ కాలనీ, ఇంద్రానగర్‌కాలనీ, మధురానగర్ కాలనీ, మారుతీనగర్, బీఎన్‌రెడ్డినగర్, రెడ్డి కాలనీ, ఆఫీసర్స్‌కాలనీ, అంబేద్కర్‌నగర్, చక్రిపురం కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. డివిజన్ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ సీఐఎస్‌ఎఫ్ అధికారి మృతి



శంకర్ (ఫైల్)

కుషాయిగూడ: రోడ్డు ప్రమాదంలో సీఐఎస్ఎఫ్ రిటైర్డ్ ఏఎస్సై గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన బుధవారం చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగారంలో నివసిస్తున్న శంకర్ (60) సీఐఎస్‌ఎఫ్ ఏఎస్ఐగా చర్లపల్లి మింట్‌లో విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యారు. సోలాపూర్‌కు చెందిన శంకర్ విధి నిర్వహణలో భాగంగా ఇక్కడ స్థిరపడ్డాడు. తన రిటైర్డ్‌మెంట్ అనంతరం చెంగిచర్లలో ఓ స్వీట్‌షాప్‌ను ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో రోజులానే మంగళవారం షాపుకు వెళ్లి రాత్రి తన ద్విచక్రవాహనంపై తిరిగి వస్తున్న క్రమంలో చిన్న చర్లపల్లి సిల్వర్‌వోక్ బంగ్లాస్ వద్ద ఎదురుగా అతివేగంగా దూసుకొచ్చిన కారు అతడిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శంకర్‌ను స్థానికులు 108 సాయంతో ఈసీఐఎల్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గౌతంనగర్‌లో కార్పొరేటర్ సునీత తదితరులు



చిలుకానగర్‌లో కార్పొరేటర్ గీత తదితరులు

స్ఫూర్తి ప్రదాత జయశంకర్

ఉప్పల్, మల్కాజిగిరి డివిజన్ పరిధిలో తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయన విగ్రహం, చిత్రపటాలకు నివాళులర్పించారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం



కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



కాప్రా సర్కిల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న డీసీ జగన్